

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 15 జూన్ 2025 | పేజీలు 8


## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

# ప్రొసిడింగ్‌లు ఇచ్చిన ఎమ్మెల్యే

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరగాబెట్టింది ఏమీ లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మండలంలోని కోడూరు గ్రామంలో మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందినలబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పత్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను ఒక్కోటిగాఅమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మనిషి తన జీవిత కాలంలో సొంతఇల్లు కట్టుకోవాలని ఆశపడతాడని ఆ ఆశను ప్రజాప్రభుత్వం నెరవేర్చుతుందని స్పష్టం చేశారు. ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మా ఇండ్లు ఇచ్చి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రజా ప్రభుత్వం మిత్తీలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తుందన్నారు. విడుతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్ర భుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్యం చేత ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు నిర్మించి ఇవ్వలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం మహబూబ్ నగర్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఇల్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లాకొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,



మిగతా 2లో

## ఆస్పత్రి ఆందోళన ఆరంభమే....

# ఏర్పాటు చేసేవరకు కొనసాగిస్తాం

### - దీక్ష విరమణలో బిజెపి నేతలు



దీక్షను విరమింప చేస్తున్న బిజెపి నాయకులు

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ఆస్పత్రిని తరలించడానని నిరసిస్తూ వెంటనే జిల్లా కేంద్రంలో అన్ని రకాల చికిత్సల కోసం ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష శనివారం ఉదయం 10 గంటలకు విరమించారు. దీక్షను బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ దీక్షలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు,బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షు డు కృష్ణ,నాయకులు కిరణ్ దగే,రాఘవేంద్ర,రఘునాథ్ ,రఘు లకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి,

మిగతా 2లో



# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాలప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. పి ప్రకాష్ తండ్రి పి నారాయణ కు చికిత్స నిమిత్తం 33500 రూపాయలు చెక్కులను నర్సమ్మ భర్త మాసప్ప కు చికిత్స నిమిత్తం 28,000 రూపాయలు చెక్కులను కుమ్మరి చిన్న నరసింహులు తండ్రి కుమ్మరి నాగప్ప కు చికిత్స నిమిత్తం 17,000 రూపాయలు చెక్కులను బి పద్మమ్మ భర్త బి రంగప్పకు చికిత్స నిమిత్తం 14000 రూపాయలు చెక్కులను అందజేసిన జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి లు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లు సుదర్శన్ రెడ్డి, వీరన్న, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ విష్ణు, జిల్లా సీనియర్ నాయకులు సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్లు రఘు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, సిద్ధ రామప్ప, భీమ రాయుడు శ్రీరాములు, రంగస్వామి, మాజీ ఎంపీపీ ఆనంద్ గౌడ నాయకులు తూం కృష్ణ రెడ్డి, నరసింహారెడ్డి, కురుమన్న , చంద్రశేఖర్, మధు నాయకి, రాజేష్ ,శేఖర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, చెన్నారెడ్డి, గోవిందు, తిమ్మరాజు, ప్రవీణ్, పరశురాముడు , సురేష్ నాయక్, వెంకటేశ్వర్ గౌడ్, తిమ్మప్ప, రమేష్ నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాకు ఉత్తమ అవార్డ్

- గవర్నర్ చేతుల మీదగా అవార్డు అందుకున్న ఎమ్మెల్యే
- రక్తదానం చేద్దాం - ఇంకొకరి జీవితంలో వెలుగులు నింపుదాం
- నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి







**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి తరపున 2024 లో నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మరియు ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భం గా అత్యధిక బ్లడ్ యూనిట్లను సేకరించినందుకు గాను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డ్‌ను అందుకున్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్ నందు ప్రపంచ రక్తదాన దినోత్సవంను తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, వారితో పాటు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొని అత్యధిక బ్లడ్ యూనిట్లను సేకరించి నందుకు గాను ఈ అవార్డును అందుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొకరి జీవితం లో వెలుగులు నింపాలని,ఒక్కరు రక్తదానం చేస్తే ముగ్గురి జీవితాలు కాపాడిన వారమవుతామని ,ప్రతి ఒక్కరు సంవత్సరంలో కనీసం ఒకటి, రెండు సార్లు రక్తదానం చేయాలని అది జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఆయన అన్నారు. యువత, యువజన సంఘాలు ముందుకువచ్చి రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. మనం రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారిప్రాణాలను కాపాడటానికి మేము ఉన్నాం అని మనతోటి వారికి నమ్మకం కల్పించాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ సొసైటి సెక్రెటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ కుమార్, బ్లడ్ ఆర్గాన్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్ మరియు సభ్యులు రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారని, జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వ ర్యంలో నిర్మాణ దశలో ఉన్న బ్లడ్ బ్యాంక్‌ను అతిత్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డును అందించినందుకు గాను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజల తరపు నుంచి ఎమ్మెల్యే గవర్నర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటి సెక్రటరీ రమేష్ రెడ్డి, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొసిడింగ్‌లు ఇచ్చిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, వెంకటాపూర్ శ్రీనివాస్ యాదవ్, మల్లు అనిల్ కుమార్, ఈ.రవీందర్, జి.రామ స్వామి, జి.ఆంజనేయులు, జి. ప్రసాద్ ముదిరాజ్, కృష్ణయ్య, కేశవులు, రవి కుమార్, కురుమయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఏర్పాటు చేసేవరకు కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సత్య యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల వైద్యం కోసం ఎన్ని పోరాటాలకు అయినా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఏర్పాటు చేసి వైద్యం అందించాలని తాము చేస్తున్న ఆందోళన ఆరంభం మాత్రమేనని అన్నారు. ఆస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. తమ దీక్షకు మద్దతు పలికి అండగా నిలిచిన పట్టణ ప్రజలకు, సంఘీభావం తెలిపిన కుల సంఘాలు, వ్యాపారులు, యువకులు, మహిళలు, న్యాయవాద, ఆర్ ఎం పి సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## "నీట్"లో రుక్కంపల్లి ఆణిముత్యం

### - మారుమూల గ్రామం నుండి ఎంపికైన జుర్కి సాత్విక



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే అతిక్లిష్ట తరమైన నీట్ యూజీ 2025 పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని రుక్కంపల్లి గ్రామానికి చెందిన జుర్కి సాత్విక(మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,నమస్తే తెలంగాణ రిపోర్టర్ వెంకట్ రాములు కూతురు) సత్తా చాటారు.శనివారం విడుదలైన"నీట్ యూజీ 2025"పరీక్ష ఫలితాలలో 425మార్కులతో ఆల్ ఇండియా లెవెల్ 163806 ర్యాంకు సాధించింది తన సత్తా చాటింది.కాగా అతి కఠినమైన ఫిజిక్స్ సబ్జెక్ లో 95.598 మార్కులు సాధించడం విశేషం.జుర్కి సాత్విక విజయం పట్ల మండల వ్యాప్తంగా పలువురు ప్రముఖులు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్వే క్వార్టర్స్‌లో వ్యక్తి మృతి





**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపూరం మండలకేంద్రానికి చెందిన ఇనుముల శ్రీనివాసులు తండ్రి పేరు గుండెలు వయసు 42 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ వృత్తి పెయింటర్ అను వ్యక్తి మదనాపూర్ రైల్వే క్వార్టర్స్ నందు చనిపోయి ఉన్నాడు. అయితే మృతుడు శివము పూర్తిగా కుళ్లిపోయి శరీర భాగాల్లో విడిపోయి వాసన వస్తుంది. అయితే మృతుడు అందాజ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటాడు. మృతుడి భార్య అయినా హారిక వయసు 27 మృతుడికి ఒక కుమారుడు ఒక కూతురు కలరు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దళితుల సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

### - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్



**పాలమూరు మేజర్ న్యూస్:** దళితుల సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, అందుకుగాను కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సామాజిక శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని కెపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మతం- మతతత్వం అంశంపై బోధించారు. రెండు రోజులపాటు జరగనున్న శిక్షణ తరగతులు కెవిపిఎస్ నాయకులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం, కుల వివక్షత, అంటరానితనం, శాస్త్రీ ఆలోచన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపైన దాడులు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు .అధికమైనయని అన్నారు. దాడులు చేసిన వారి పైన పాలకులు ఎలాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ. చట్టం ఉన్నా దళితులకు న్యాయం జరగడం లేదన్నారు. కుల వివక్షత, అంటరానితనం, అవగాహన కల్పించేందుకు ప్రభుత్వమే శిక్షణ తరగతులు నిర్వహించాల్సి ఉన్న అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం చేయలేని పనిని కెవిపిఎస్ చేస్తూ దళితుల్లో చైతన్యం కల్పిస్తుందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని, రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న వారికి లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్‌పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ క్లాసులకు ప్రారంభానికి ముందుగా కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. శిక్షణ తరగతుల నిర్వహణలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, వెంకట్ రాములు, నాగరాజు, మనోహర్, శంకర్, రవికుమార్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మక్తల్ మేజర్‌న్యూస్:** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ కలిగిన సైనికుడి వలె ముందుకు సాగాలని బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సంగంబండ గ్రామంలో శనివారం మక్తల్ రూరల్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ రూరల్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో బూత్ లెవెల్ నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని పార్టీ వైపు ఆకర్షితులను చేయాలని అన్నారు. మోదీ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మకమైన అంశం అని అన్నారు. మక్తల్ రూరల్ మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన ఉపాధ్యక్షులుగా కటికెలి లింగప్ప కర్ని, వై.పల్లవి సంగంబండ, బోయ రవి గుడిగండ్ల, మహాదేవమ్మ రుద్ర సముద్రం, ప్రధాన కార్యదర్శులుగా రాజు మాధ్వార్, జనార్ధన్ గొల్లపల్లి తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పూలమాల, శాలువాలతోఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జి. ప్రసన్న బలరాంరెడ్డి, చీరాల సత్యనారాయణ, నాయకులు జయానంద్ రెడ్డి, లింగంపల్లి నరేష్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అమ్ముకున్న వారి పై పోలీసులకు పిర్యాదు

### - కొత్త తండాలో గ్రామస్థుల నిరసన




**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కొత్త తండా గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామ కంట భూమిని అక్రమంగా కొనుగోలు చేసి అమ్ముకున్న వారిపై జడ్చర్ల పోలీసు స్టేషన్‌లో గ్రామస్థులు పిర్యాదు చేశారు. అంతకు ముందు తండాలో గ్రామ కంఠ భూములలో గల అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి,ఆక్రమణకు గురి అయిన భూములను పరిరక్షించాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త తండా గ్రామపంచాయతీకి సంబంధించిన సర్వేనంబర్ 135/2, 135/3లలో గల 20 గుంటల భూమిని మొహమ్మద్ సల్మాన్ అనే వ్యక్తి నుండి ప్రభుత్వ ఉద్యోగి అయిన కేతవత్ గోవింద్ నాయక్ అతని అన్న కేతవత్ సక్రు నాయక్‌లు అక్రమ రిజిస్ట్రేషన్ 2023వ సంవత్సరంలో చేసుకున్నారని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమినీ నాలా కన్వర్షన్ చేసి నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చి దాదాపు తొమ్మిది మంది పేర్ల మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇట్టి నిర్మాణాలను వెంటనే అడ్డుకోవాలని గ్రామ మాజీ పాలకవర్గం ,గ్రామ సెక్రటరీ, సంబధిత అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన అడ్డుకోకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతూ పరోక్షంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ కొత్త తండా ప్రజలకు అన్యాయం చేయడం జరిగింది అన్నారు. తండా గ్రామ కంఠ భూములలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఆక్రమణకు గురి అయిన భూములను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వద్యావత్ రమేష్ నాయక్, కొడవత్ ఉమ్ల నాయక్,మూడావత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మాల విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఉదయం 11 గంటలకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి రమాకాంత్, పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు నూతనంగా ఉద్యోగం పొందిన ఉద్యోగులు, సంఘంలో ఉన్నత సేవలందించిన సభ్యులను సన్మానం చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దూమర్ల నిరంజన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాడం ఆంజనేయులు హాజరు కానున్నరని తెలిపారు. జిల్లాలోని మాల విద్యార్థులు, మాల ఉద్యోగస్తులు, ఉద్యోగ సంఘం బాధ్యులు, మాల సంఘాల పెద్దలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 02 ఇసుక టిప్పర్లు పట్టివేత




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 02 టిప్పర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.మొదటి వ్యక్తి చాకలి శివకుమార్ తండ్రి వెంకటప్ప డ్రైవర్ మరియు ఓనర్, జాజాపూర్ గ్రామం, నారాయణపేట.రెండవ వ్యక్తి మన్నె రమేష్ తండ్రి నారాయణ, డ్రైవర్/ఓనరు జాజాపూర్ గ్రామం, నారాయణపేట. చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షులుగా చింత కృష్ణయ్య



**తెలకపల్లి మేజర్‌న్యూస్:**టి యు డబ్ల్యూ జే( ఐ జేయు) మండల అధ్యక్షునిగా చింత కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తాలూకా అధ్యక్షులు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు కొండ కింది మాధవరెడ్డి లు తెలిపారు శనివారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింత కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా రెడ్డపాకల మల్లేష్ బాబు, కోట్ల శ్రీనివాసులు, పర్వాది వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా భోగరాజు శివ, కోశాధికారిగా భాషమోని రమేష్, సహాయ కార్యదర్శులుగా మూలం సాంబశివుడు, మాదంశెట్టి రాఘవేందర్, కార్యవర్గ సభ్యులుగా దెంది భరత్ కుమార్, రెడ్డ పాకుల రమేష్, పరమేష్, ఎల్ల స్వామి, మీసాల కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా జిలకర శంకరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ శ్రీ సాహిత్యం పై కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** నేడు శ్రీ శ్రీ సాహిత్యం పై సదస్సు , కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం డీ ఖాజా మైనుద్దీన్, కోపోలు యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహాకవి "శ్రీశ్రీ సాహిత్యం - ప్రాసంగికత, (75) ఏండ్ల మహాప్రస్థానం పై సదస్సు, కవిసమ్మేళనం జరుగుతుందని, తుమ్మల భాస్కరయ్య అధ్యక్షత వహిస్తారని తెలిపారు.వక్తలుగా డా!! పరిమళ్ , బాదేపల్లి వెంకటయ్య గౌడ్, కొపోల్లు యాదయ్య పాల్గొంటారని, అభిమానులు, కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ప్రకటనలో కోరారు.

సూర్య
www.suryaa.com



## 7వవార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 7వ వార్డు హనుమాన్ నగర్, గాజులవాడ, అంబేద్కర్ నగర్, కాలనీలలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శనివారం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఏడవ వార్డులో 17 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో పది మంది ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. వార్డు ఆఫీసర్ శ్రీలత, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జ్యోతి, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, నాయకులు నేరటి చిన్న, బృంగి ప్రవీణ్, వర్కాల భాస్కర్ రెడ్డి, మబ్బు సాయిలు, చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, రావుల శ్రీనివాసులు, రేష్మా బేగం, ఝాన్సీ, జ్యోతి, గంగావతి, రాహుల్, శేఖర్, సైదులు యాదవ్, ఆంజనేయులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఎగ్ బిర్యానీ ఏర్పాటు



**పదర, మేజర్‌న్యూస్:** మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు ఎగ్గ బిర్యానీ ఏర్పాటుచేసి అందించారు. అంతకంటే ముందు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో నాలుగవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో అదనపు పౌష్టిక ఆహారం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎగ్ బిర్యానీ ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. అదేవిధంగా ఇంగ్లీష్. తెలుగు. పిల్లలకు నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు తమ తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలలో ఇప్పించాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే రైతు భరోసా కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ మరియు రబీ సీజన్ లో సరి అయిన సమయంలో రైతులకు వారివారి బ్యాంక్ ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరారు. భూమి ఎన్ని ఎకరాలు ఉన్న కేవలం సాగు చేసిన ఐదు ఎకరాలకు మాత్రమే ఈ పథకం అమలు చేయడం వలన బీద రైతులకు న్యాయం జరుగుతుందని అలాగే ప్రభుత్వానికి కూడా ఆర్థిక భారం తగ్గుతుంది తెలిపారు. పింఛన్లు,రైతు భరోసా ,రేషన్ బియ్యం,ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి అధికారుల పర్యవేక్షణలో ఉన్నతమైన విద్య మరియు రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి వైద్యం అందిస్తే చాలు ఆ ప్రభుత్వాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోయారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలను రామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలం పెనిమిళ్ళ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లి సత్యనారాయణ తల్లి అల్లి ఎర్రమ్మ మరియు ఈరాట్వాని పల్లి గ్రామానికి చెందిన గుండెమోని నారయ్య మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించినా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు సిబిఎం చైర్మన్ అనురాధ గారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి రంగారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

# నరేంద్రుని పాలన జనరంజక పాలన

### - బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేశంలో నరేంద్రుని పాలన జనరంజక పాలన అని బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం శనివారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మట్టనరేష్ గౌడ్ పార్టీ పతాకా విష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోం దన్నారు, కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి వలన జిడపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు, ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని మోడీ కాపాడారని అన్నారు, పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు, తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని చాటారని తెలిపారు, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు, నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి నారేడ్ల శేఖర్ రెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి, పుట్ట మల్లేష, మండల కార్యదర్శులు పి, లింగారెడ్డి, సైదులు గౌడ్, బీజేపీ ఆకార్యవర్గ సభ్యులు మందరాజు రెడ్డి, కరుణ రెడ్డి సురేష్ గౌడ్, కిరణ్ రెడ్డి, సంతోష్ నాయక్ బీజేవైఎం నాయకులు నాప శివసేన, బూతు అధ్యక్షులు ఆనంద్, ఆంజనేయులు, విజయ్, సాయిబాబా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

### - జిల్లా కేంద్రంలో జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలతో నిరసన



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం జనంసాక్షి జర్నలిస్టులు నల్లబ్యాడ్జీల ను దరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జనంసాక్షి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సందు యాదగిరి మాట్లాడుతూ పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మా పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందని,ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4న రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని,ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశారని పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన,పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామని అన్నారు.ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, జనంసాక్షి నాగర్ కర్నూల్ ఆర్సీ ఇంచార్జి బైరెడ్డి వెంకట్ రెడ్డి, కల్వకుర్తి ఆర్సీ ఇంచార్జి ముత్యాల నరేష్, అచ్చంపేట ఆర్సీ ఇంచార్జి పందిరి శ్రీధర్, తిమ్మాజిపేట మండల రిపోర్టర్ అల్లంపల్లి రమేష్ బాబు,బిజినపల్లి మండల రిపోర్టర్ కరిగల్ల సుదర్శన్,ఉప్పునుంతల మండల రిపోర్టర్ కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్తు పెండింగ్ బిల్లులను చెల్లించాలి

### - ఈనెల 17న ఇందిరా పార్క్ హైదరాబాద్ మహా ధర్నా జయప్రదం చేయాలి

### - రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు గౌరయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** రజక వృత్తిదారుల ఉచిత కరెంటు బకాయి బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు గౌరయ్య అన్నారు. రజకుల సమస్యల సత్వర పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఈ నెల17 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా శనివారం లింగాలలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. రజక, నాయి బ్రాహ్మణా వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని గుర్తుచేశారు.గత సంవత్సరంన్నర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ. 187కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ. 43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించలేదన్నారు. అట్టి పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ వృత్తిదారులే బిల్లులు చెల్లించాలని కరెంటోలు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా తొలగించివేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఇస్త్రీకి అద్దెకు తీసుకున్న షెట్టర్ యజమానులు లాండ్రీ షాపులను ఖాళీ చేయాలని వత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు పెండింగు బిల్లులు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి(జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని పలుమార్లు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉచిత కరెంట్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపాలన్నారు.ఉచిత విద్యుత్ పథకం క్యాటగిరి ఎల్టి - 2, ఎల్టి - 4కు మార్పు చేయాలన్నారు. బీమా పథకం ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం అర్హులైన రజక యువతకు ఇవ్వాలన్నారు. మున్సిపల్ పట్టణాల్లో జీ.వో. 94 ప్రకారం 141 మోడ్రన్ ధోబీ ఘాట్లు పనులు వెంటనే పునరుద్ధరించాల న్నారు. రజక వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వృత్తి దారులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరా పార్కు వద్ద 17 న నిర్వహించే ధర్నా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సంతోష్, శ్రీనివాసులు, బాలీశ్వర్, నర్సింహ్మా, రవి, లక్ష్మయ్య, నాయి బ్రహ్మణ సంఘం నాయకులు అశోక్, మధు, రంజిత్, భాస్కర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్యాన్, కుర్చీలు అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వడ్డెర బస్తీకి చెందిన అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల అవసరాలకై ఒక ఫ్యాన్, రెండు కుర్చీలను శనివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు రసూల్ ఖాన్, మిత్ర ఫౌండేషన్ సభ్యులు నరేష్, శ్రీకాంత్ నేత, శ్రీనేష్ గౌడ్, సలీం ఖాన్, కార్తీక్, అలీం, తరుణ్, అరవింద్, మహేష్, అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి, కుర్మిద్ద తండా, జీడిపల్లి పల్లి తండా లోని గర్భిణీ స్త్రీలకు శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. నియోజవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, నాయకులు హనుమంత్ నాయక్, రాము నాయక్, లక్ష్మణ్ నాయక్, పులియ నాయక్, సేవ్య నాయక్, శక్రు నాయక్, కమలమ్మ, శాంతి, సరోజా, శోభా,ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

## కరాటే విద్యార్థులకు కిక్ బ్యాగ్ అందజేత



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట కరాటే విద్యార్థులకు ప్రాక్టీస్ చేసుకోవడానికి కరాటే మాస్టర్ నిఖిల్ యాదవ్ కిక్ బ్యాగ్ ను అందజేశారు ప్రతిరోజు విద్యార్థులు కరాటే ప్రాక్టీస్ చేస్తున్నారని కిక్ బ్యాగు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని మాస్టర్ సురేందర్ తెలిపారు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కరాటే విద్యార్థులు నిఖిల్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ ఫలితాలలో సత్తా చాటిన లింగాల గిరిజన విద్యార్థిని హాసిని

### - ఢిల్లీ ఎయిమ్స్ వైద్య కాలేజీ చదవబోతున్న లింగాల తొలి విద్యార్థిని



**లింగాల,మేజర్ న్యూస్:** దేశంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న ఢిల్లీ ఎయిమ్స్ వైద్య కళశాలలో చదవాలనేది వైద్య విధ్యాభ్యసం చేయలనే తన సంకల్పాన్ని పట్టదలతో చదివి సాధించి లింగాల నుండి తోలి వైద్య విధ్యార్థినిగా రికార్డు సాధించింది నల్లమల గిరిజన విద్యార్థిని హాసిని. నీట్ 2025 ఫలితాలు శనివారం విడుదల కాగా మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల కు చెందిన గిరిజన విద్యార్థిని హాసిని రాణిస్తూ అత్యుత్తమ ర్యాంకు సాధించింది. మండల కేంద్రానికి చెందిన పూజారి శ్రీదేవి సురేందర్ దంపతుల కూతురైన హాసిని నీట్ ఫలితాల్లో సత్తా చాటుతూ ఆల్ ఇండియా 377 ర్యాంకు,ఎస్టీ జనరల్ లో 3, ఎస్టీ మహిళల్లో 1 వ ర్యాంకు సాధించి తన ప్రతిభ చాటుకున్నారు. ఈ ఫలితాలలో ప్రతిభ కనబరుచుతూ అందరికీ ఆదర్శంగా నిలిచింది. మెరుగైన ర్యాంకు సాధించడంతో దేశంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా పేరుగాంచిన ఢిల్లీ ఎయిమ్స్ వైద్య కళాశాలలో లింగాల నుండి చదవబోతున్న తొలి విద్యార్థినిగా ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిందని బడంగ్ పెట్ ఎరుకల సంఘం అధ్యక్షులు బళ్లారి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.హాసిని మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, ఎరుకల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ లింగాలలో మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీ ఎయిమ్స్ వైద్య కాలేజీలో చదువుబోతున్నందుకు ఆనందంగా ఉందని, ఉన్నతమైన వైద్యభ్యాసం పూర్తిచేసి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ర్యాంకర్ హాసిని తెలిపారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, లెక్చరర్ల సూచనలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.నీట్ ఫలితాలలో ప్రతిభావంతురాలు హాసినిని గ్రామస్తులు అభినందించారు.

# వానాకాలం సాగు సంబరం మొదలైంది

- 29-30వేల ఎకరాలలో పంట సాగు అంచనా
- జోరందుకున్న వ్యవసాయ పనులు
- రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం ఎంపవో కృష్ణ కిషోర్





**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలవ్యాప్తంగా వానాకాలం సాగు సంబరం" ఖరీఫ్ సీజన్ పంటల సాగు ప్రారంభమైంది"సకాలంలో వర్షాలు కురువ డంతో అన్నదాత బిజీబిజీగా వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. వానాకాలం వంటలలో ముఖ్యంగా వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి, రాగి, వేరుశనగ, పప్పుధాన్యాలు పండిస్తారు. మండలంలో ఈ ఏడాది వానాకాలం సాగుగణనీయంగా పెరగనుందని,గతఏడాది వానాకాలం మండల వ్యాప్తంగా 23,649 ఎకరాలు సాగు చేశారు,ఈ వానాకాలం ఎన్నడూ లేని విధంగా సాగు విస్తీర్ణం 30వేల ఎకరాలు దాటుతుందని వ్యవసాయశాఖ అధికారుల అంచనా వేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో వరి15 నుంచి17వేల ఎకరాలలో, మొక్కజొన్న 12 నుంచి13వేల ఎకరాలలో,పత్తి 1500 ఎకరాలలో, కంది దాదాపు 1000ఎకరాలలో, ఇతర పంటలు 400 ఎకరాలలో సాగయ్యె అవకాశం ఉందని అంటున్నారు. వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీ ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాల రాకతో రైతులు వ్యవసాయ పనులు ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్న పొలాల్లో విత్తనాలు విత్తే పనులలో బిజీబిజీగా ఉన్నారు.మరికొందరు భూముల్లో దుక్కులు దున్నిస్తూ, అవసరమైన ఎరువులు,విత్తనాలను సమకూర్చు కుంటున్నారు. ఎ క్కువ శాతం రైతులు మొక్కజొన్న,పత్తి విత్తనాలు విత్తేందుకు ఆసక్తి చూపుతున్నారు.ఎంఏఓ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఈ ఏడాది వానాకాలంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నామని, ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుం టోంది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఇప్పటికే భూ సారం పెంచే జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై అందించామని. పంటల సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి. రసాయనిక ఎరువులను అవసరం మేరకే నియోగించాలని .సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలి అన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయాభావం ఖర్చులు ఆదా

### - డి రమాకాంత్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్స్ జడ్జ్




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ వారి ఆధ్వర్యంలోజిల్లా కోర్టు ప్రాంగణంలో తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి రమాకాంత్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్స్ జడ్జ్ మరియు చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నాము అన్నారు సివిల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, బ్యాంకు కేసులు, పెట్టి కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు భార్య భర్తలకు సంబంధించిన చిన్న చిన్న గొడవలు ఒకరికొకరి మధ్య సమన్వయం లేకపోవడం వలన ఇద్దరు విడిపోయి కోర్టులలో విడాకుల వరకు వెళుతున్నారు ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకుని సామరస్యంగా ఉంటే వారి సంసార జీవితం సాఫీగా సాగుతుంది అన్నారు ముఖ్యంగా క్రిమినల్ కేసుల్లో గొడవలకు కారణాలు భూ తగాదాల వల్ల ఏర్పడుతున్నాయి భూతగాదాలకు సంబంధించిన కేసుల్లో ఎక్కువగా అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల మధ్య భూ పంపకాల విషయంలో మనస్పర్థలు ఏర్పడి కోర్టు దాకా వస్తున్నారు అందులో ఎవరో ఒకరు పెద్ద మనసు చేసుకొని లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి అన్నారు భార్యాభర్తలు మనస్పర్ధలతో విడిపోవడం వల్ల భార్య ఒక చోట భర్త ఒకచోట ఉండడం వల్ల వారి పిల్లలు చదువుకోలేక నష్టపోతున్నారు ఈ పరిణామాలు వారిలో అశాంతి నెలకొల్పుతుంది, వారి పిల్లలు మానసిక క్షోభకు గురవుతున్నారు వారు ఇరువురు సర్దుకొని కలిసి జీవించినట్లయితే వారు వారి పిల్లలు సుభిక్షంగా సంతోషదాయకంగా ఉంటారు మధ్యవర్తుల ద్వారా గాని పెద్దల ద్వారా గాని కోర్టులకు వెళ్ళకముందే సివిల్ ,క్రిమినల్ సమస్యలను పరిష్కరించుకోవచ్చు దానివల్ల సమాజానికి ఎంతో తోడ్పాటునిస్తుంది రాజీమార్గమే రాజ్యమార్గం లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయాభావం ఖర్చులు ఆదా అవుతాయి ఎన్నో సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరగడం కన్నా సమస్యను పరిష్కరించుకుంటే ఇరు కుటుంబాలు సంతోషంగా జీవిస్తాయి అన్నారు. శ్రీమతి నసీమా సుల్తాన సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ గారు మాట్లాడుతూ బ్యాంకుల్లో రైతులకు సంబంధించిన రుణాలు కొన్ని అనివార్య కారణాలవల్ల కొంతమంది రైతులు కట్టలేకపోతున్నారు ఈ లోక్‌అదాలత్ ద్వారా సెటిల్ చేసుకున్నట్లయితే బ్యాంకు వారు వడ్డీతో పాటు అసలు కూడా కొంతవరకు మాఫీ చేసే అవకాశం ఉంది కావున ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరు కుటుంబ వ్యవస్థలో ఆస్తి తగాదాలకు సంబంధించి అక్క చెల్లెలు అన్నదమ్ముల మధ్య గొడవలు జరుగుతున్నాయి ప్రశాంత వాతావరణంలో ఆలోచించి మన రక్త సంబంధీకులు కాబట్టి ఎవరో ఒకరు సర్దుకుపోతే సమస్యలు పరిష్కారం అవుతాయి సమావేశం అనంతరం లోక్ అదాలాత్ ద్వారా భూ తగాదాలకు సంబంధించిన అవార్డు కాపీలను కక్షిదారులకు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ లోక్ అదాలత్ ద్వారా 17,495 కేసులు పరిష్కారం అయ్యాయి కాంపౌండింగ్ ఫీజు 58,37,519 వసూలు చేయబడింది, ఇట్టి కార్యక్రమంలో కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి,శ్రీ రామేశ్వర్ అడిషనల్ సూపరింటెండెంట్అఫ్ పోలీస్ నాగర్ కర్నూల్ ,కె రవి కాంతారావు ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ నాగర్ కర్నూల్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,పోలీస్ అఫీషియల్స్, ఎక్సైజ్ అఫీషియల్స్, న్యాయశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఐదు డిఎలను వెంటనే ఇవ్వాలి : పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఐదు డిఏలను వెంటనే ఇవ్వాలని పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం అన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బి.గోపాలం మాట్లాడుతూ...గత సంవత్సరం నుండి రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్ కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో అందజేయాలని, రిటైర్డ్ అయిన పెన్షనర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గ్రహించి వారికి రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని అధ్యక్షుడు బి.గోపాలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఐదు డిఏలలో ఒక డీఏను ప్రకటించడం చాలా అన్యాయమని, కొత్త పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, రిటైర్డ్ అయినా ఎంప్లాయిస్‌కు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ డబ్బులు అందించకుండా చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ అయినా కూడా చెల్లించకుండా చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇది చాలా సహించరాన్ని అన్యాయమని ఆయన పేర్కొన్నారు. మక్తల్ పెన్షనర్స్ ఈ నెలలో జన్మించిన అరుణ, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, మల్లికార్జున్ ,బసవరాజ్, సురేందర్ సభ్యులకు బి.గోపాలం, భాస్కర్ శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి .సంజన, రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి సూర్యప్రకాష్, తులసప్ప, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, అరుణ ,సుజాత, నర్సమ్మ, దేవేంద్రప్ప ,సురేందర్ రాములు, పాషా, తిప్పన్న, కిష్టయ్య గౌడ్, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్, 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

## 21న యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జూన్ 21న జరిగేఅంతర్జాతీయ యోగా దినోత్సవం ను విజయవంతం చేయాలని నారాయణపేట పతంజలి యోగ సమితి, ఆయుష్ డిపార్ట్మెంట్,సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో సభ్యులు కోరారు.యోగా దినోత్సవాన్ని ఉమ్మడిగా నిర్వహించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ,డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సేవా భారతి సురేష్ పతంజలి యోగ సమితి కార్యక్రమ వివరాలను తెలియజేశారు.ఈనెల 20వ తేదీన పాఠశాల కళాశాల విద్యార్థులకునేటి సమాజానికి యోగ యొక్క ఆవశ్యకత అనే అంశం పైన వ్యాసరచన పోటీ,పట్టణంలో పురవీధుల గుండా యోగ యొక్క ఆవశ్యకతను తెలియప రుస్తూ పట్టణంలోని విద్యార్థులు పుర ప్రజలు అందరి సహకారంతో యోగవాక్నిర్వహించాలని తీర్మానించారు.21న అంతర్జాతీయ యోగా దినోత్సవం అభినందన్ ఫంక్షన్ హాల్ హైదరాబాదు రోడ్డు నారాయణపేట లోనిర్వహించాలని నిర్ణయించా రు.పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో భారత్ స్వాభిమాన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర లహొటి, శివకు మార్ ల్యాబ్, డాక్టర్ కేతన్ రఘు, నరసింహులు, మల్లికార్జున్, శ్రీనివాస్, చంద్రశేఖర్, దేవానంద్ చారి, రమేష్ రఘు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్**: కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డులో మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి పట్టణంలోని మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, యశోద హాస్పిటల్, నేత్రాలయ కంటి హాస్పిటల్, నీలాద్రి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు యశోద, సాయి దుర్గ, అఖిల్, వనిత, ఆశాజ్యోతి, సమద్ తబ్రేజ్, ఫాతిమా కాలనీలోని పేద, మధ్యతరగతి ప్రజలకు వివిధ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, అదేవిధంగా 80 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించింది ఉచితంగా మందులను పంపిణీ చేశారు, ఈ వైద్య శిబిరంలో దాదాపు 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు, పేద ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్ పేర్కొన్నారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు షేక్ ఎజాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డ్ ప్రజలు, కార్యకర్తలు, హాస్పిటల్స్ సిబ్బంది కిరణ్, గీత, నాను, నరేష్, అశోక్, అజర్, ప్రశాంత్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలను మంజూరు చేయాలి
### - మంత్రికి సీపీఐ పార్టీ వినతి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి పశుసంవర్ధక శాఖ, యువజన క్రీడల మంత్రి వాకిటి శ్రీహరికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోరారు. శనివారం అమరచింత మున్సిపాలిటీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ గత ఏడాది కిందట అమరచింతకు తప్పకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తానని పట్టణ ప్రజలకు రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని రవీందర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎస్. ఎస్. సి. పూర్తి చేసుకున్న విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. మండలంలో బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఎక్కువగా ఉన్నారని, ఆర్థిక స్తోమత లేక విద్యార్థులు చదువులను మానేసి ఇతర పనులకు వెళుతున్నారని ఆయన ఆందోళన చెందారు. ఇటీవలనే మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వాకిటి శ్రీహరికి సిపిఐ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు భాస్కర్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే
# కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుంది

**- రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ - బిజెపి పార్టీ పాలించిన రాష్ట్రాలలో ఏ రాష్ట్రం దివాలా తీయలేదు**
**- నరేంద్ర మోడీ ప్రభుత్వంల్లో ఏ ఒక్కరు అవినీతి పాల్పడలేదు**



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** పట్టణంలోని డికె. బంగ్లాలో 11 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఏర్పాటు చేసిన మేధావుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రం దివాలా తీయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో అప్పులతో దివాలా తీసింది అని పక్క రాష్ట్రం కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక రేపో, మాపో ప్రభుత్వం కూలిపోయే పరిస్థితిలో ఉందని అన్నారు. భారతదేశంలో క్రమశిక్షణ కలిగిన పార్టీ జనతాపార్టీ అని ప్రతి బిజెపి కార్యకర్త అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి స్వానిధి యోజన ద్వారా 68 లక్షలు పైగా ముద్ర లోన్లు మరియు ప్రధానమంత్రికి కిసాన్ సమాన్ నిధి ద్వారా 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో నాలుగు కోట్ల పైగా ఇళ్ల నిర్మించి పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్ రూంల పేరు మీద ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల పైగా మరుగు దొడ్ల నిర్మాణం చేయించడం జరిగిందని దేశంలో మారుమూల ప్రదేశానికి వెళ్ళిన సబ్సిడీతో కూడిన ఎరువులు విరివిగా దొరుకుతున్నాయని అన్నారు. సైన్యానికి సంబంధించిన సదుపాయాలు సమకూర్చడంలో నాలుగు చాలా ఇబ్బందికర పరిస్తితుల నుంచి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ రంగానికి అత్యధిక నిధులను కేటాయించి దేశ భద్రత పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత చిత్తశుద్ధిని మొన్న జరిగిన ఆపరేషన్ సింధుర్ ద్వారా ప్రజలు చూశారని గుర్తు చేయడం జరిగింది. 2014 అంతకుముందు భారత దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థితిలో ఉన్న భారతదేశాన్ని నేడు ఇటీవల ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అగ్రరాజ్యాలు సరసన చేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అనంతరం ప్రధానమంత్రి 11 ఏళ్ల పాలనలో ఏ ఏఅభివృద్ధి కార్యక్రమాలు చేశారో ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యాయుడు సురేందర్ యాదవ్ రాష్ట్ర ఒబిసి మోర్చా కోశాధికారి ఆకార రమేష్ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,అల్లంపూర్ రాజగోపాల్ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ తదితరులు హాజరయ్యారు.

## అల్వాల్‌లో సబ్సిడీ పైపుల పంపిణీ ఎమ్మెల్యే సహకారంతో 22 మంది రైతులకు లబ్ధి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని అల్వాల్ గ్రామంలో శనివారం రోజు వ్యవసాయ పైపుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సహకారంతో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి .సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రైతులకు సబ్సిడీ ధర రూ. 7,485/- కింద 25 సుధాకర్ పైపులు మరియు 5 నల్లాలు అందజేయడం జరిగింది. ఇది రైతుల కోసం తీసుకొచ్చిన ఒక విశేష సంక్షేమ కార్యక్రమంగా నిలిచింది. గ్రామ రైతులు ఎంతో ఉత్సాహంగా స్పందించి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ పథకం ద్వారా మొత్తం 22 మంది రైతులు లబ్ధి పొందారు. వారి పేర్లు ఈ విధంగా ఉన్నాయి: హెచ్. బాలయ్య, ఎల్. లక్ష్మీకాంత్ రెడ్డి, యం. కురుమూర్తి, లోకన్న, రాములు, సోమన్న, జి. శేఖర్ రెడ్డి, గౌనికడి కృష్ణమ్మ, టంకరి దశరథ, ఎల్. భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, యశోద, చిన్న వెంకటన్న, కే. నాగేశ్వర్ రెడ్డి, స్వప్న, ఎన్. లక్ష్మి, ఎన్. కురుమూర్తి, భీమన్న, శివ కుమార్ రెడ్డి, నిర్మల, తిరుపతయ్య, రిత్విక్ సేన రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి. రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని పనిని ఈ ప్రభుత్వం చేస్తోంది. మేఘ రెడ్డి నాయకత్వంలో మాకు ఎప్పటికప్పుడు మద్దతు అందుతోంది," అని హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే మేఘ రెడ్డి నిరంతర కృషిని ప్రశంసిస్తూ, తమ తరఫున గాఢ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ రెడ్డి, బొందాల కురుమూర్తి యాదవ్,జి.చంద్ర రెడ్డి,యం.చంద్ర రెడ్డి , చిన్న గౌని చంద్ర శేఖర్ రెడ్డి ,గోవర్ధన్, నందిపేట రాములు యాదవ్, కె.బలరెడ్డి ,జి. బాలకృష్ణ, నక్క సురేష్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితర గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ "రైతులకు కానీ, గ్రామస్థులకు కానీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, సబ్సిడీలు అర్హులకు నేరుగా అందేలా నేను కృషి చేస్తానని గ్రామంలో ఇంకా ఎవరికైనా సబ్సిడీ పైపులు అవసరమైతే వెంటనే నన్ను సంప్రదించండి," అని కోరారు.

## బియ్యం పంపిణీలో అవకతవకలు.. ప్రజల ఇబ్బంది : సిపిఐ



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తిలో రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని వెంటనే అరికట్టాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె. రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రేషన్ షాపులను సందర్శించారు. బండారు నగర్ రేషన్‌షాప్‌లో బియ్యం పంపిణీని పరిశీలించి, వినియోగదారులతో ఇబ్బందు లను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు సక్రమంగా బియ్యం సరఫరా చేయక పలు దుకాణాలు మూతపడ్డాయన్నారు. రేషన్‌కార్డులు పట్టుకొని ప్రజలు బియ్యం కోసం కాళ్ళ అరిగేలా తిరుగుతున్నారన్నారు. స్టాక్ ఉన్నచోట గంటలతరబడి క్యూలో నిలబడి చివరికి స్టాక్ లేకపోవడంతో బాధతో ఇంటికి వెళ్తున్నారన్నారు. రేషన్ షాప్ లో క్యూలో చివర ఉన్నవారికి ఈరోజు రేషన్ దొరకలేదన్నారు స్టాక్ వస్తే మళ్లీ పంపిణీ చేస్తామని డీలరు చెప్పారన్నారు. జూన్ జూలై ఆగస్టు మూడు నెలల స్టాకు ఒకేసారి పంపిణీతో ఒక్కొక్కరికి ఇచ్చేందుకు 15 నుంచి 20 నిమిషాలు పడుతోందన్నారు. తగినంత స్టాక్ రేషన్‌షాప్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక బియ్యం పంపిణీలో స్టాక్ పాయింట్ నుంచి డీలర్ వరకు అక్రమాలకు పాల్పడుతు న్నారన్నారు. 50 కిలోల బియ్యం ఖాళీ బస్తా బరువు 568 గ్రాములు ఉంటుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఖాళీ బస్తా బరువు పోను 50 కిలోల నెట్ బియ్యం సంచిలో ఉండాలన్నారు. కానీ స్టాక్ పాయింట్ల నుంచి సరఫరా చేస్తున్న కొన్ని బియ్యం బస్తాల్లో 44 నుంచి 48 కిలోల బియ్యమే ఉంటున్నాయని డీలర్లు చెబుతున్నారన్నారు. పంపిణీలో ఆ తరుగును భర్తీ చేసుకునేందుకు డీలర్లు ప్రతి కార్డు హోల్డర్ కు అరకిలో ఆ పైగా బియ్యం తక్కువ ఇస్తున్నారన్నారు. చివరకు వినియోగదారుడే నష్టపోతున్నారన్నారు. రేషన్ షాప్ లలో కొందరికి ఈరోజు నాణ్యతలేని బియ్యం ఇచ్చారన్నారు. ఈ అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలన్నారు. ఈ నెల వరకు జారీ అయిన అన్ని కొత్త రేషన్ కార్డులకు కూడా బియ్యం ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల్లో 18 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ పంపిణీలో అవకతవకలు అరికట్టి, పంపిణీ ఇబ్బందులు తీర్చకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న, తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ బైకు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

- 11 బైకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సీల తయారు
- చాకచక్యంగా హైటెక్ బైకు దొంగతనాల కేసును చేదించిన శంకర్పల్లి పోలీసులు
- శంకర్పల్లి పోలీసులను అభినందించిన ఏసిపి రమణ గౌడ్






శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 14) హైటెక్ బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను శంకరపల్లి పోలీసులు అరెస్టు చేశారు. శనివారం రోజున శంకర్పల్లి పోలీస్ స్టేషన్లో నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా శంకర్పల్లి పరిసర ప్రాంతాలలో వరుసగా జరుగుతున్న బైకు దొంగతనాల విషయంలో ఒక టీంను ఏర్పాటు చేశామని తెలిపారు. గత 15 రోజులుగా ఈ టీం బైక్ దొంగతనాల నిందితుల కోసం గాలిస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు శంకర్పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ లో నివాసముంటున్న బొగ్గు శ్రీనివాస్, డబుల్ బెడ్ రూమ్ పార్కింగ్లో తనకు సంబంధించిన మూడు బైకులను పోలీసులు తనిఖీ చేయగా నెంబర్ ప్లేట్ కు, చాసిస్ నెంబర్ తేడా ఉండడంతో పోలీసులు శ్రీనివాసును గట్టిగా ప్రశ్నించారు. పోలీసులు ప్రశ్నించడంతో శ్రీనివాస్ తాను గుడిమల్కాపూర్, అత్తాపూర్, నార్సింగ్, మెహిదీపట్నం, శంకర్పల్లి లలో 11 బైకులను దొంగతనం చేశాడని ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగతనం చేసిన బైక్ ల కంపెనీ, మాడల్ గల వేరే బైక్ ల నెంబర్ ప్లేట్లు ఫోటోలు తీసి, తాను దొంగతనం చేసిన బైక్లకు అదే నెంబర్ ప్లేటు తగిలించి, ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సిని తయారు చేసేవాడని తెలిపారు. ఈ బైక్ లను తన స్నేహితుడు నాగరాజుతో అమ్మించి, వచ్చిన డబ్బులను ఇద్దరూ పంచుకునే వారని తెలిపారు.కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాస్ మరియు నాగరాజును రిమాండ్ కు తరలించారు. చాకచక్యంగా హైటెక్ బైకు దొంగతనాల కేసును చేదించిన శంకర్పల్లి శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్, మరియు సిబ్బందిని ఏసిపి రమణ గౌడ్ అభినందించారు.

ఆర్టిఏ అధికారులు ఆర్టిఏ వాలెట్ ద్వారా ఆర్సి డౌన్లోడ్ చేయడానికి మొబైల్ కు ఓటిపిని లింక్ చేయాలి శంకర్పల్లి శ్రీ ఐ శ్రీనివాస్ గౌడ్

ఆర్టిఏ అధికారులు ఆర్టిఏ వాలెట్ ద్వారా ఆర్సి డౌన్లోడ్ కావడానికి రిజిస్ట్రేషన్ గల వ్యక్తి నెంబర్ కు ఓటిపి లింకు చేయాలని శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. లైకులు దొంగలించిన వ్యక్తులు ఆర్టిఏ వాలెట్ ద్వారా డూప్లికేట్ ఆర్సిని తయారుచేసి దొంగతనం చేసిన బైకులు అమ్ముతున్నారని అన్నారు. వీటిని అరికట్టాలంటే ఆర్టిఏ అధికారులు కొన్ని నియమ నిబంధనలు కేటాయించాలని తెలిపారు. బైక్ నెంబర్ ప్లేట్లు తయారు చేసే రేడియం షాపు యజమానులకు ప్రత్యేక నియమ నిబంధనలు ఆర్టిఏ అధికారులు విధించాలని అని అన్నారు. ఇలాంటి హైటెక్ బైకు దొంగతనాలు జరగకుండా నివారించడానికి ఆర్టిఏ అధికారులు కూడా తమకు సహకరించాలని తెలిపారు.

# రోడ్డు బాగు చేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలి : సీపీఐ డిమాండ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 14) ః రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి మండిపడ్డారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ వద్ద హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు ఇదే రోడ్డుపై ప్రతి రోజు రాకపోకలు సాగిస్తున్నారని, రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారన్నారు. వర్షాకాలం రాకముందే గుంతలమయంగా ఏర్పడిన రోడ్డుకు మరమ్మత్తులు చేయడం లేదని మండిపడ్డారు. గతంలో యువకులు స్వంత డబ్బులతో మరమ్మత్తులు చేసిన ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. ప్రతి రోజు ఇదే రోడ్డుపై రాకపోకలు సాగించే స్పీకర్, ఎమ్మెల్యేలకు గుంతలు కనిపించడం లేదా అని మండిపడ్డారు. రోడ్డును బాగు చేయకపోతే కర్షకులు, కార్మికులతో పెద్ద ఎత్తున్న హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు మక్బుల్, మహిళా అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, పడమటి పెంటయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

# పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తాం

### ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 14): పాఠశాలల మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నేదునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల రోడ్డు కు ఎస్ డి ఎఫ్ నిధులు 9 లక్షలతో సీసీ రోడ్డును మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు రావడానికి ..వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని రోడ్డు వేయడం ద్వారా విద్యార్థులు బాధలు తీరుతాయని అన్నారు. మోడల్ స్కూల్ దగ్గర వరకు మిగతా 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ ను త్వరలో మంజూరు చేయిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, కందుకూరు మండల యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల . వెంకటేష్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్. నాగరాజ్, గ్రామ అధ్యక్షులు కృష్ణ,గాదె కుమార్, మాజీ సర్పంచ్ పి. యాదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి. శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ ఏ నరసింహ, ఏ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, వి బాబు, జి రాములు, పాండురంగారెడ్డి, ఎం. రాములు, కే మహేష్, ఎం. మహేందర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు, పాండు, ఏం శ్రీశైలం, జగదీష్, వి వెంకటేష్, మల్లగల శ్రీశైలం, ఏ.మహేందర్, కుమార్,ఏ పాండు, విజయ్, బి శంకర్,తదితరలు పాల్గొన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మకు ఘన సన్మానం

★ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పేరూరి ప్రసన్న కుమార్ శర్మను శనివారం పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని , ఇందుకు నిదర్శనం ప్రసన్న కుమార్ శర్మ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడమే నిదర్శనమని అన్నారు. పార్టీని నమ్ముకొని పార్టీలో కొనసాగుతూ.. నిబద్ధతో పనిచేసిన ప్రసన్న కుమార్ శర్మ కృషిని గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, మాజీ మండల అద్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్, సీనియర్ నాయకులు జిలమోని సత్తయ్య ముదిరాజ్, రాజప్ప, మాదగోని జంగయ్య గౌడ్, నేనావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు కేటాయించండి

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఆరుట్ల ముదిరాజ్ సంఘం నాయకుల వినతి
- సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే
- రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు కేటాయించాలని శనివారం ఆరుట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల నుండి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్, ఎద్మ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల చంద్రయ్య, మార సురేష్, గ్రామశాఖ అద్యక్షుడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి, నాయకులు బుట్టి కృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు యాదగిరి, గిరి ప్రసాద్, నూకం లక్ష్మయ్య, కావలి యాదయ్య, బొద్రమోని లక్ష్మయ్య, దాసరమోని అంజయ్య, నాగేష్, కావలి దర్శన్, బుట్టి జంగయ్య, పిడుగు నర్సింహ, నూకం శేఖర్ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్- బీజాపూర్

## రహదారి పనులు వేగవంతం చేయించండి

**- చేవెళ్ల కాంగ్రెస్ యువనేత శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి**

**చేవెళ్ల,మేజర్ న్యూస్ (జూన్ 14)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చేవెళ్ల మండల కాంగ్రెస్ యువ నాయుకుడు సామ శ్రీనివాస్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ అకాడమి నుండి చేవెళ్ల మీదుగా మన్నేగూడ వరకు హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తూ పనులు వేగవంతం చేయించాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చేవెళ్ల మండలం, ఖానాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉందని, దానిని త్వరితగతిన క్లియర్ చేయించి హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



సీఎంను కలిసిన శ్రీనివాస్ రెడ్డి

## సాంస్కృతిక 'రత్న' పురస్కారాలు ప్రదానం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 'సాంస్కృతిక రత్న'పురస్కారాలను త్యాగరాయగానసభలో ప్రదానం చేసారు. సి.రామకృష్ణ(రైల్వే),డా.రామరాజు శ్రీనివాసరావు,లంక లక్ష్మీనారాయణ, వడ్లకొండ వెంకటరావు,వి.శైలజ,-అతిథులుగా పాల్గొన్నారు.పద్మశ్రీలత యాంకరింగ్ నిర్వహించారు.వీవీరాఘవరెడ్డి,జీవీఆర్ ఈ వేడుకను నిర్వహించారు.పురస్కార స్వీకర్తలు వీరే-రామరాజు లక్ష్మీశ్రీనివాస్ (సంగీతరత్న), సయ్యద్ జానీ బాష(సాహిత్యరత్న),యం.సాయిసుప్రియ(నాట్యరత్న)-ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. చేబియ్యం అమృత(భరతనాట్యం),శేభభట్టార్ ఆరోహి శరణ్య(కూచిపూడి)-నృత్యప్రదర్శనలు విశేషంగా అలరించాయి.

## నారాయణదాసుకు ఘన నివాళులు



ముషీరాబాద్, మేజర్న్యూస్ :ఎం.నారాయణదాసు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు నారాయణదాస్ వర్ధంతి సభ జరిగింది.ఈ కార్యక్రమంలో తొలిదశ ఉద్యమకారులు, నారాయణదాసు సహచరులు పాల్గొన్నారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, చెన్నమనేని బాలకిషన్ రావు,,డా.భగవంతరావు,ప్రొ.డి.భగవాన్రెడ్డి,డా.ఏ.సురేందర్,హరీత్రుడా,ప్రకాశ్సింగ్,జే.రామకృష్ణారావు,జల్లిపద్మయ్య,నరసింహ్మ పాల్గొన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసినతెలంగాణ ఉద్యమరూపకర్త వరంగల్ ముద్దుబిడ్డ మడత నారాయణదాస్అని వక్తలు ఘననివాళులు అర్పించారు.నారాయణదాసు ఫౌండేషన్ ఫౌండర్ఛైర్మెన్ పన్నాల శ్రీరాములు ఈసభను నిర్వహించారు.

## బస్సు ఛార్జీల పెంపుపై ఆమ్ఆద్మీపార్టీ నిరసన




ముషీరాబాద్,మేజర్న్యూప్ఃబస్సు ఛార్జీల పెంపు ప్రజాస్వామ్యవిరుద్ధమని ఆమ్ఆద్మీపార్టీ నేతలు బస్భవన్ వద్దధర్నా నిర్వహించారు.అధిక బస్సు ఛార్జీలు పేదలపై భార మని వారు పేర్కొన్నారు.20శాతం బస్ఛార్జీలు పెంచడం సరికాదని,చిరు ఉద్యోగుల క ంట కన్నీరు తెప్పిస్తున్న ఆర్టీసీ వైఖరికి వారు నిరసన వ్యక్తం చేసారు.ఎం.విజయ్,సుధారాణి,డా.లక్ష్యనాయుడు,బాబులాల్ పవార్, రాకేశ్రెడ్డి,సలాం,జావీద్ షరీఫ్,ఎండీసోహైల్,ఎండీ షాబాజ్,డి.తివారి,రెహెమాన్ షరీఫ్,జుహీ,ఇస్మాయిల్, ఆమ్ఆద్మీపార్టీనేతలు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్లో అమ్మ ఒడి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అంగన్వాడీ కార్యక్రమంలో బాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ చేయించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కొత్తగా చేరిన పిల్లలకు జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో వున్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ .వినయ్ కుమార్ పాల్గొన్నారు.అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వై. నర్సమ్మ, డి.ప్రమీల, కౌసర్ బేగం, సభిత, ఆయా మాణిక్యమ్మ బీ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ వాసులను పరామర్శించిన మాధవి లత



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మలక్ పేట్ ఆస్మాన్ ఘడ్ వెంకటాద్రి నగర్ ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ లో పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం పనులను బ్రహ్మానందం అనే వ్యక్తి అడ్డుకోవడంతో బిల్డర్ మరియు తన అనుచరులు బ్రహ్మానందం పై దాడి చేశారు. విషయం తెలుసుకున్న బిజెపి హైదరాబాద్ కంటెస్టెడ్ పార్లమెంట్ సభ్యురాలు మాధవి లత వానరసేన సభ్యులు మరియు సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకావు అరుణ రవీందర్ రెడ్డి తో కలిసి అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులను పరామర్శించినారు.శనివారం ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్లో బాధిత కుటుంబ సభ్యులను ఆరోజు జరిగిన సంఘట వివరాలపై అడిగి తెలుసుకున్నారు.అమాయకులైన నివాసులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఆసాంఘిక శక్తులను కఠినంగా శిక్షించాలని లేనిచో భారతీయ జనతా పార్టీ తరఫున ఉద్యమిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాధవి లత మాట్లాడుతూ పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తుండగా అపార్ట్మెంట్ వాసులు పలుమార్లు ఆపడం జరిగింది. అలాగే జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లగిన కూడా ప్రయోజనం లేకపోవడంతో అపార్ట్మెంట్ వాసులు 2023 లో కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్నారు.మూడు సంవత్సరాల్లో ఆరుసార్లు అపార్ట్మెంట్ వాసులను ఎంఐఎం పార్టీ మలక్పేట్ ఎమ్మెల్యే బల్లాల తన వద్దకు పిలిపించుకొని కాంప్రమైస్ చేయడానికి పిల్చినట్టు చివరికి మహిళలను బెదిరించి తమ భర్త కాంప్రమైస్ కానీ ఎడల పోలీస్ స్టేషన్లో పెడతానని బెదిరించినట్టు మాధవి లత తెలిపారు.మూడు రోజుల కింద తిరిగి అపార్ట్మెంట్ పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తుండగా అపార్ట్మెంట్ లో నివసించే బ్రహ్మానందం పై ఎంఐఎం గూండాలు తీవ్రంగా గాయపరచడంతో స్థానికులు సైదాబాద్ సాయి నర్సింగ్ హోమ్ కు తరలించారు.గతంలో అపార్ట్మెంట్లో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహాన్ని దుండగులు 3సార్లు అక్రమంగా తొలగించినందున.మలక్పేట్ లో ఎంఐఎం తో జీవించాలంటే ప్రజలు ప్రాణాలకు తెగించి జీవించాల్సి వస్తుందన్నారు. ఖబర్దార్ ఎవరైనా ఎలైట్ హిల్స్ అపార్ట్మెంట్ వాసులపై కన్నెత్తి చూస్తే రాజ్యాంగపరంగా ఎంత దూరమైనా వెళ్తానని మాధవి లతో తెలిపారు.అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అపార్ట్మెంట్ నివాసి బ్రహ్మానందం పై దాడికి పాల్పడిన ఎంఐఎం గుండాలను కఠినంగా శిక్షించాలని మాధవి లత డిమాండ్ చేశారు.బిజెపి నాయకులు మరియు అపార్ట్మెంట్ నివాసులతో కలిసి మాధవి లత గణపతి విగ్రహాన్ని పున: ప్రతిష్టించినారు.అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి భయాందోళనలకు గురికా వద్దని ఎటువంటి ఆపద వచ్చిన మేమున్నామని మాధవి లత భరోసా కల్పించారు.రాష్ట్రీయ వానరసేన సభ్యులు, అనంతరం దాడికి గురైన అపార్ట్మెంట్ వాసి బ్రహ్మానందం ను సాయి నర్సింగ్ హోమ్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వానరసేన జాతీయ అధ్యక్షులు నామ్ రామ్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు మాధవరెడ్డి, వానరసేన సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ , నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం




హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజీమార్గమే రాజ మార్గం అని హయత్ నగర్ న్యాయమూర్తి సల్మా ఫాతిమా అన్నారు. శనివారం హయత్ నగర్ పోర్టు సముదాయంలో 14వ వాదనవు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో 7వ మెట్రోపాలిటన్ ఇంచార్జి మేజిస్ట్రేట్ నర్మద, వనస్థలిపురం ఎసిపి కాశి రెడ్డి, అదనవు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కుమార్, బెంచ్ మెంబర్లు సంతోష్ కుమార్ గౌడ్, సరిత, శివ కుమార్, జయసుధ దేవి, హయత్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, కోశాధికారి ఈశ్వర్ గౌడ్, సీనియర్ న్యాయవాది రామ్ మోహన్, సభ్యులు కిక్కర గోపీ శంకర్, సూపరెటిడెంట్ దార రాములు, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, వనస్థలిపురం ఎస్ హెచ్ వోలు నాగరాజు గౌడ్, అశోక్ రెడ్డి, మహేష్ గౌడ్, కోర్ట్ కానిస్టేబుళ్లు, న్యాయ వాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న.... శ్రీ సిద్ధిబుద్ధి సమేత గణపతి స్వామి....

### శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలి నందువున్న శ్రీ సిద్ధిబుద్ధి సమేత గణపతి స్వామి.... శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారంనాడు మహేశ్వరం శ్రీనివాస చారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులతోపాటు ప్రముఖులైన నాగేశ్వర చారి, వెంకటాచల ముదిరాజ్ తో పాటు కామటిపుర పోలీస్ స్టేషన్ పోలీసు ఉన్నతాధికార్లు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2025ను ఘనంగా నిర్వహించిన ప్రైడ్ ఇండియా అవార్డ్స్

హైదరాబాద్, మేజర్న్యూస్: సోమాజీగూడాలోని ది పార్క్ హోటల్లో ప్రైడ్ ఇండియా అవార్డ్స్ ఆధ్వర్యంలో ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2025 ను ఘనంగా నిర్వహించారు. భారత సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులు, సంస్థలను ఈ వేడుకలో అవార్డులతో గౌరవించింది. విద్య, ఆరోగ్య, వ్యాపార, వినూత్నత, సంస్కృతి వంటి విభాగాల్లో ఉత్తమతను ప్రదర్శించినవారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు.ఈ ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి దక్షిణాది నటి కావ్యా థాపర్, నారీ పురస్కార్ గ్రహీత కె. రాధాదేవి, జియోలాజిస్ట్, సేక్రెడ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. వాసుదేవ్ వీ.ఎన్. ముఖ్య అతిథులుగా హాజరై అవార్డులను అందజేసి విజేతలను అభినందించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
15 జూన్ 2025

## నీట్ యూజీలో వాగ్దేవి అద్భుత విజయం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు .వన్ క్లాస్ ప్రత్యేక ప్రోగ్రాంతో ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన విద్యను అందించి జాతీయస్థాయిలో మేము సైతం అంటూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సాధారణ విద్యార్థులు సైతం డాక్టర్లుగా మార్చిన ఘనత వాగ్దేవి అని ఇంతటి ఘనవిజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి అని మట్టిలో మాణిక్యాలై ఆర్థికంగా వెనుకబడిన కొందరు నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ వారి జీవిత కల అయినా డాక్టర్ కావడాన్ని నిజం చేసిన ఘనత వాగ్దేవి జూనియర్ కళాశాలకు దక్కిందని తెలిపారు .85 మంది విద్యార్థులలో 38 పైగా మెడికల్ సీట్లు సాధింపజేసి తల్లిదండ్రుల యొక్క ఆదరాభిమానాలు చూరగొన్న విద్యాసంస్థ వాగ్దేవి జూనియర్ కళాశాల కావడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ,వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ,అకాడమీ అడ్వైజర్ యాకూబ్ ,ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ,ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, సతీష్ రెడ్డి నాగేందర్, రాఘవేంద్రరావు మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ సౌకర్యాలు కల్పించాలని డియంకు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఉట్కూర్):** ఉట్కూర్ మండలం బిజ్వార్ నుంచి మక్తల్‌కు, ధన్వాడకు రోజు చాలా మంది ప్రయాణికులు, విద్యార్థులు పాఠశాల,కళాశాలకు వెళు చున్నారనీ బస్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా అన్నారు. ఈ మేరకు శనివారం నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య నుకలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బిజ్వార్ - మక్తల్‌కు బిజ్వార్, పులిమామిడి, జక్లేర్ మీదుగా, బిజ్వార్ - ధన్వాడకు బిజ్వార్, పాతపల్లి, కొత్తపల్లి గేట్ మీదుగా బస్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## జాతీయలోక్ అదాలత్‌లో 8195 కేసులు పరిష్కరించబడ్డాయి

### - లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8195 కేసులు పరిష్కరించబడ్డాయి అని లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ %ఉ% జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత ఒక తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల వారు రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకోవడం వల్ల ప్రశాంతంగా ఉండటానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఇందులో సివిల్ కేసులు 17, క్రిమినల్ కేసులు 8164, బ్యాంక్ ఫ్రీ లిటిగేషన్ కేసులు 4, మోటార్ వాహన ప్రమాద కేసులు 2, సైబర్ కేసులు 10 పరిష్కరించామని అన్నారు. కేసుల నుండి కక్షి దారుల నుండి మొత్తం రూ.63,69,410 వసూలు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్.రవికుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ టి.లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత, ఎ.పి.పి.సంజన, సైబర్ క్రైమ్ సిఐ రాజు, న్యాయవాదులు, ఎస్సైలు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌తో 24,713 కేసుల పరిష్కారం





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 24,713 కేసులు పరిష్కరించారు. ఈ కేసుల పరిష్కారం కోసం మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో 5 బెంచీలను మరియు జడ్చర్ల కోర్టులో 2 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. "రాజీ మార్గమే రాజ మార్గం" జిల్లా జడ్జి కోర్టు లో మోటర్ వెహికిల్ యాక్సి డెంట్ కేసును నష్ట పరిహారం కోసం కక్షిదారులు దాఖలు చేసినారు. ఈ కేసు నెం.457/2024 లో నష్ట పరిహారం 50,00,000/- గాను ప్రతివాది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారి మధ్య అంగీకారం ప్రకారం 33,00,000/- రాజీ మార్గంలో పరిష్కరించడం జరిగింది. కక్షిదారుల న్యాయవాది అశోక్ గౌడ్ అవార్డును కక్షిదారులకు జిల్లా జడ్జి బి.పాపిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా జడ్జి (ఫ్యామిలీ కోర్టు) శ్రీదేవి, జడ్జి పోక్సో కోర్టు ు. రాజా రాజేశ్వరి, వి. ఈశ్వరయ్య, ఖీూజ కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా సంస్థ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. రాధిక, స్పెషల్ జీవీఖీజ మొబైల్ కోర్ట్ జడ్జి మహమ్మద్ మునావర్ హుస్సేన్, శ్రీ ఎ. రవి శంకర్ స్పెషల్ జీవీఖీజ జుఇఎఅంవ కోర్ట్ జడ్జి మరియు 4 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం. ఎస్ కె.భావన, 2% క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి నిర్మల, శశిధర్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (రాఖూూ) ౖా. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ +.ఎ.రమణ రెడ్డి, ఇన్సూరెన్స్ అడ్వకేట్స్, స్టాండింగ్ కౌన్సిల్స్, లోక్ అదాలత్ మెంబర్స్, కక్షిదారులు, అడ్వకేట్స్, ౖాఖుతీు ౌావస్త్రుశ్రీ ఎశీశ్రీబత్‌వవతీం మరియు అన్ని బ్యాంకుల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : డిఎస్పీ. ఎన్ లింగయ్య



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలని నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య సూచించారు. శనివారం రోజు జిల్లా నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పీ ఎన్ లింగయ్య తన కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరి గే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐ లను అడిగి తెలుసు కొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగే షన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలనీ ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలనీ. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలనీ అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాటపై ప్రత్యేకతనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలనీ ఆదేశించారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరిత గతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలనీ ఆదేశించారు ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలనీ, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలనీ అన్నారు చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, మహేశ్వరి, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** నవోదయ స్కూల్,బస్ టెర్మినల్,యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాల, ఐ ఐ ఐ టి ఏర్పాటు కొరకు శనివారం కలెక్టర్ విజయేందిర బోయి జడ్చర్ల మండలం పెద్దాయి పల్లి, మహబూబ్ నగర్ రూరల్ మండలం ప్రభుత్వ మెడికల్ కళాశాల తిరుమల హిల్స్,మహబూబ్ నగర్ బై పాస్ తదితర ప్రాంతాల్లో పలు ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట అర్.డి. ఓ.నవీన్, బాలా నగర్ తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి,మహబూబ్ నగర్ డి.టి.దేవేందర్ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350